మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- పోలీసుల సూచన
- ఘనంగా మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం
- పలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు

బోధన్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

ఖలీల్‌వాడి/ కోటగిరి/ డిచ్‌పల్లి/ శక్కర్‌నగర్/మోర్తాడ్/భీమ్‌గల్/ నందిపేట్/ ఆర్మూర్‌టౌన్/ ముప్కాల్/ రెంజల్/ నవీపేట/ బాల్కొండ/ ఏర్గట్ల జూన్ 26 : జిల్లావ్యాప్తంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. మత్తు పదార్థాల ద్వారా కలిగే అనర్థాలను పోలీసులు, వైద్యులు వివరించారు. గ్రామాల్లో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు నిర్వహించారు. జిల్లాకేంద్రంలోని సీతారాం నగర్‌లో 'సే నో టు డ్రగ్స్' నినాదంతో డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డీఎంహెచ్‌వో మాట్లాడారు. మానవ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. జిల్లాలోని న్యాల్‌కల్ రోడ్డులో ఉన్న ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఆనంద నిలయంలో ధర్మారం(బీ)లోని మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ కళాశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.

కోటగిరిలో ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, ఏఎస్సై శ్రీనివాస్‌గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు. జక్రాన్‌పల్లిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ, వ్యాసరచన, అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, యాంటీ డ్రగ్ సోల్జర్‌లుగా మారి తమ వంతు కృషిచేయాలన్నారు. బ్రాహ్మణ్‌పల్లిలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో వ్యాసరచన పోటీలు, షార్ట్‌ఫిల్మ్‌ల ప్రదర్శనతో డ్రగ్స్ ద్వారా కలిగే అనర్థాలను వివరించారు.

బోధన్ పట్టణంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ మాట్లాడుతూ.. యువత మద్యం, మత్తు పదార్థాలకు అలవాటుపడి బానిసలుగా మారుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు సంద్ర వీరయ్య, కోల నరేశ్, ఎస్సైలు రామారావు, నాగనాథ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై ఎస్సై అనిల్‌రెడ్డి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు. భీమ్‌గల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. సీఐ శ్రీనివాస్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుడు అజయ్ పవార్, ప్రిన్సిపాల్ చిరంజీవి, పోలీస్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మూర్ పట్టణంలో పోలీసులు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏసీపీ బస్వారెడ్డి, ఎస్‌హెచ్‌వో రవి కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో పోలీసులు విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఎస్సై భాస్కరాచారి, ఏఎస్సై గంగారాం, హెచ్ఎం గంగారాం, గుండోజీ నరేందర్ పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని తాడ్‌బిలోలిలో ఆరోగ్యశాఖ అధ్వర్యంలో అవగాహన కల్పించారు. మండల వైద్యాధికారి వినయ్‌కుమార్, హెచ్ఈవోలు శ్రావణ్‌కుమార్, రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలో ఎస్సై యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు. నందిపేట్‌లో పాఠశాల విద్యార్థులు, అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఎస్సై రాహుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. బాల్కొండలో పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులో ర్యాలీ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. ఏర్గట్లలో ఎస్సై మచ్చేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్స్ శివయ్య, భాస్కర్, కానిస్టేబుల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రుద్రూర్‌లో సీఐ జయేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఫుడ్ సైన్స్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

25 కేజీల గంజాయి దహనం

వినాయక్‌నగర్, జూన్ 26 : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రైల్వే ఎస్సై చందనాదీప్తి ఆదేశాల మేరకు నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయి రెడ్డి ఆధ్వర్యంలో గంజాయి దహనం చేశారు. నిజామాబాద్ రైల్వేలో రెండు పాత కేసుల్లో సీజ్ చేసిన 25 కేజీల గంజాయిని భువనగిరిలోని డిస్ట్రాయర్డ్ కంపెనీలోని బాయిలర్‌లో కాల్చివేసినట్లు వెల్లడించారు.

రుద్రూర్‌లో ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు, కేవీకే సిబ్బంది

కోటగిరిలో అవగాహన ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, విద్యార్థులు

భీమ్‌గల్‌లో ర్యాలీలో పాల్గొన్న సీఐ శ్రీనివాస్, డాక్టర్ అజయ్, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

డీవీ కృష్ణ స్మారక స్తూపం ఆవిష్కరణ

కంఠేశ్వర్/ సిరికొండ/ జూన్ 26 : జిల్లాకేంద్రంలోని రేడియోస్టేషన్ వద్ద ఉన్న డీవీకే నగర్‌లో విప్లవోద్యమ నాయకుడు డీవీ కృష్ణ స్మారక స్తూప ఆవిష్కరణ, వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జాతీయ కార్యదర్శి ప్రదీప్‌సింగ్ ఠాకూర్ హాజరై స్తూపాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. డీవీ కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో డీవీ కృష్ణ వర్ధంతిని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, దామోదర్, రమ, కిశోర్, సాయిరెడ్డి, లావణ్య, జమున, రాజేశ్వర్ పాల్గొన్నారు.

అధిక దిగుబడులు, పసుపు నాణ్యతే లక్ష్యం

పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మహేందర్

మోర్తాడ్, జూన్ 26: కమ్మర్‌పల్లి పసుపు పరిశోధన కేంద్రంలో బుధవారం నాలుగు జిల్లాల రైతులకు పది రకాల విత్తనం పసుపును పసుపు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త మహేందర్ పంపిణీ చేశారు. లక్షా 50వేల పసుపు విత్తనాన్ని పంపిణీ చేశామని, ఒక్కో రైతుకు 3వేల నుంచి 5వేల వరకు అందజేశామని చెప్పారు. వరంగల్, జగిత్యాల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల రైతులకు విత్తన పసుపు పంపిణీ చేశారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ.. పసుపులో నాణ్యతను పెంచడంతోపాటు తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడులు సాధించే దిశగా తమ ప్రయత్నం కొనసాగుతోందని అన్నారు. ఇందులో భాగంగానే రైతులకు విత్తన పసుపు నారును పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మహారాష్ట్రలోని రాజపురి రకానికి మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందని అన్నారు. తమిళనాడుకు సంబంధించిన సేలం, కేరళ రాష్ట్రానికి సంబంధించి ప్రగతి, బీహర్‌కు సంబంధించి మహేంద్రసోనియా, స్థానిక రకాలను రైతులకు అందించామని చెప్పారు. పసుపు నారును నాటే పద్ధతులను రైతులకు వివరించారు.

పసుపుపంట వెరైటీ గురించి రైతులకు వివరిస్తున్న శాస్త్రవేత్త

జిల్లాకేంద్రంలోని జీజీహెచ్‌లో బ్యాడ్జింగ్ డేను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ హాజరై మాట్లాడారు. జీజీహెచ్‌లో కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల్లో 98 శాతం మంది ఉత్తీర్ణత సాధించి, రెగ్యులర్ కావడం గర్వకారణంగా ఉందని అన్నారు. అనంతరం నర్సులకు బ్యాడ్జీలను అందజేసి అభినందించారు.

– ఖలీల్‌వాడి, జూన్ 26

నోట్ పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేస్తున్న నాయకులు

వేల్పూర్, జూన్ 26: మండల కేంద్రంలో బీసీ కాలనీ ప్రైమరీ పాఠశాలలో ప్రశాంత్ అన్న యువసేన ఆధ్వర్యంలో బుధవారం 29 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి గతంలో పలువురు పూలు బొకేలకు బదులు నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. వాటిని నిరుపేద విద్యార్థులకు అందిస్తున్నామని యువసేన నాయకుడు రేగుల రాములు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నోముల రవీందర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మొండి అశోక్, నవీన్, ప్రధానోపాధ్యాయుడు పెంటన్న పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలపై అధికారుల విచారణ

నందిపేట్, జూన్ 26: సబ్‌డివిజన్ పరిధిలోని నవీపేట్ ట్రాన్స్‌కో ఏఈగా పని చేసిన రాంసింగ్ అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణపై బుధవారం వరంగల్ సీఎండీ అధికారులు విచారణ చేపట్టారు. రాంసింగ్ నవీపేట్ ఇన్‌చార్జి ఏఈగా పని చేస్తున్న సమయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశాడని కొందరు యువకులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా బుధవారం వరంగల్ సీఎండీకి చెందిన డీపీడీఈ మల్లారెడ్డి బాధితులతో తుది విచారణ చేపట్టారు.

ముసిసిన శిక్షణ

సర్టిఫికెట్ అందజేస్తున్న ఎస్‌బీఐ అడ్మినిస్ట్రేటివ్ చీఫ్ మేనేజర్

డిచ్‌పల్లి, జూన్ 26 : మండలకేంద్రంలోని ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, ఎలక్ట్రీషియన్ 30 రోజుల కోర్సు బుధవారం ముసిగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాఎస్‌బీఐ అడ్మిస్ట్రేటివ్ చీఫ్ మేనేజర్ రవి హాజరై అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు, టూల్‌కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, సిబ్బంది భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, రంజిత్ పాల్గొన్నారు.

నూతన విద్యావిధానంపై అవగాహన

ఆర్మూర్‌టౌన్, జూన్26: పట్టణంలోని పెర్కిట్‌లో అంగన్‌వాడీ టీచర్లకు నూతన విద్యావిధానం, రివైజ్డ్ ప్రీ స్కూల్ కార్యక్రమంపై మాస్టర్ ట్రైనర్స్ రేఖ, శ్రీదేవి బుధవారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఏసీడీపీవో జ్యోతి హాజరయ్యారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామ, మాధవి, అనూరాధ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లతో మున్సిపల్ కమిషనర్ రాజు, ఎసీడీపీవో జ్యోతి

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, CHITTALA DEVENDHAR .H.No: 1-32/17 ,Choutpally, Kammarpally (M), Nzb (D) Changed My surname/ Name As CHITYALA DEVENDHAR S/O CHITYALA RAJANNA. NTZ-340065

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మట్టి నమూనాల సేకరణ

బాల్కొండ, మే 26: మండల కేంద్రంలో భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనాల సేకరణ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి తెలిపారు. 2024–25 సంవత్సరానికి గాను జిల్లాలో మండలాన్ని భూసార పరీక్షల నిమిత్తం ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలంలో సాగవుతున్న 10,600 ఎకరాలకు గాను ఐదెకరాలకు ఒకటి చొప్పున 2120 మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని అన్నారు. భూసార పరీక్ష ఫలితాల అనుసారం పోషకాల లభ్యతను బట్టి ఎరువులను వేస్తే పెట్టుబడి తగ్గించుకుని దిగుబడులు, ఆదాయం పెంచుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రేష్మ, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎన్ఆర్ఐ చేయూత

భీమ్‌గల్, జూన్ 26: బెజ్జోరా ప్రభుత్వ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన నవీన్ రూ.లక్షా 20 వేలతో బాలికలకు మరుగుదొడ్లు నిర్మించారు. బుధవారం నవీన్ కుటుంబ సభ్యులు వాటిని ప్రారంభించారు. వారికి ప్రధానోపాధ్యాయుడు ఆఫీసుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నవీన్ కుటుంబ సభ్యులు నడ్పి లింబయ్య, కుమార్తె నందిని, జీపీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీ

వినాయక్‌నగర్, జూన్ 26: నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ ఏరియాలో బుధవారం సాయంత్రం ఓ మహిళ మెడలో నుంచి దుండగుడు బంగారు గొలుసు తెంచుకొని పరారయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాందేవ్‌వాడకు చెందిన చిన్నూబాయి నిజామాబాద్ బస్టాండ్ నుంచి ఆటోరిక్షాలో ఇంటి వద్దకు చేరుకున్నది. ఆటో దిగి ఇంట్లోకి వెళ్లగానే గుర్తుతెలియని దుండగుడు మహిళ ఇంటి వద్దకు వెళ్లగా.. ఆమె బయటికి వచ్చింది. ఒక్కసారిగా ఆమె మెడలో నుంచి సుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని దుండగుడు పరారయ్యాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు ఘటనా స్థలం వద్ద గుమిగూడారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపడుతున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మాక్లూర్, జూన్ 26: మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన సీహెచ్.గంగాధర్(58) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్సై సుధీర్‌రావు తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. సీహెచ్.గంగాధర్ మంగళవారం రాత్రి బైక్‌పై జన్నెపల్లి వైపు వెళ్తున్నాడు. బైక్ అదుపుతప్పి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యాడు. చికిత్స నిమిత్తం స్థానికులు అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి భార్య రుక్మాబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

చిన్నారులకు టీకాలు వేయించండి

ఆర్మూర్‌టౌన్, జూన్26: పిల్లలకు తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు అందే విధంగా చూడాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి అశోక్ సిబ్బందికి సూచించారు. గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి శిశువుకూ టీకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జ్యూట్ బ్యాగులపై అవగాహన

ఆర్మూర్‌టౌన్,జూన్26: పట్టణంలోని అంగడి బజార్‌లో మున్సిపల్ కమిషనర్ రాజు, చైర్‌పర్సన్ లావణ్య బుధవారం వ్యాపారులకు జ్యూట్ బ్యాగులపై అవగాహన కల్పించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చైర్‌పర్సన్ లావణ్య మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన జ్యూట్ బ్యాగులను దుకాణదారులు, హోటళ్లలో వినియోగించాలని అన్నారు.

'టీసీ, బోనాఫైడ్ ఇప్పించండి'

ఎడపల్లి, జూన్ 26: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ ఫీజు అధికంగా వసూలు చేస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఎంఈవో రామారావుకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన మల్కయ్య తన ఇద్దరు పిల్లలను స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో నర్సరీ నుంచి 5వ తరగతి వరకు చదివించాడు. ఆర్థిక స్తోమత లేక పోవడంతో ప్రభుత్వ స్కూల్‌లో చేర్పించేందుకు టీసీ, బోనాఫైడ్ ఇవ్వాలని కోరాడు. సదరు కరస్పాండెట్ కరోనా కాలం నాటి ఫీజు రూ.7500 చెల్లిస్తేనే టీసీ, బోనాఫైడ్ ఇస్తాని తెలిపాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్పందించిన ఎంఈవో కరస్పాండెట్‌తో మాట్లాడి టీసీ, బోనాఫైడ్ ఇప్పిస్తానని అన్నారు.

రైలు పట్టాల మధ్యపడిన చిరువ్యాపారి

తెగిపడిన కాలు, చేతికి తీవ్రగాయాలు

వినాయక్‌నగర్/ డిచ్‌పల్లి, జూన్ 26 : రైలు కదులుతున్న సమయంలో ఓ చిరువ్యాపారి రైలులో నుంచి ప్రమాదవశాత్తు పట్టాలపై పడి తీవ్రగాయాల పాలయ్యాడు. రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసం ఉండే సంబులే విష్ణు (60) రైళ్లలో తినుబండారాలు విక్రయించేవాడు. డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో ఆగి ఉన్న నాందెడ్–కాచిగూడ ప్యాసింజర్ రైలులో బుధవారం తినుబండారాలు విక్రయిస్తున్నాడు. రైలు కదలడంతో ప్రమాదవశాత్తు కాలు జారి రైలు పట్టాల మధ్య పడ్డాడు. రైలు అతడిపై నుంచి వెళ్లడంతో ఎడమ కాలు తెగిపడింది. ఎడమ చేయికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది సురేశ్, కిషన్ పట్టాలపై నంచి విష్ణును తీసి అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

బ్లడ్‌క్యాన్సర్‌తో ఆందోళన చెందవద్దు

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యుడు జైషేత్వార్

ఖలీల్‌వాడి, జూన్ 26 : బ్లడ్‌క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతున్నదని, బ్లడ్‌క్యాన్సర్‌పై ఉన్న అపోహలపై ఆందోళన చెందవద్దని హైదరాబాద్‌లోని హైటెక్ సిటీకి చెందిన యశోద దవాఖాన వైద్యుడు జైషేత్వార్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. యశోద దవాఖానలో రక్తమజ్జ మార్పిడితో వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. జిల్లాలోని వర్నికి చెందిన రామారావు, నిజామాబాద్‌కు చెందిన సోమేశ్వర్‌కు చికిత్స అందించడంతో వ్యాధి నుంచి బయటపడినట్లు తెలిపారు.

ఈఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ 108 సర్వీసెస్‌లో శిక్షణ

శిక్షణలో పాల్గొన్న మెడికల్ టెక్నిషియన్లు, పైలెట్లు

కంఠేశ్వర్, జూన్ 26 : ఉమ్మడి నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో 108లో పని చేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్లు, పైలెట్లకు జిల్లా పశువైద్య శాలలో శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. క్షతగాత్రులకు అత్యవసర సమయంలో ఇవ్వాల్సిన ప్రథమ చికిత్స గురించి వివరించారు. పైలట్లకు అంబులెన్స్ మెయింటెనెన్స్, క్షతగాత్రులను తరలించే విధానంపై వివరించారు. కార్యక్రమంలో ఈఎంఎల్‌సీ విభాగం వైద్యులు రవి, ప్రమోద్, ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్, విజయేందర్, లింగాచారి, 108 సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **సంతలో మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన -** కోటగిరి, జూన్ 26 : మండలకేంద్రంలోని వారాంతపు సంతలో మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్థలాన్ని ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, ఎంపీవో మారుతి బుధవారం పరిశీలించారు. ఏపీవో గంగారాం, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్, జీపీ కార్యదర్శి ముజాఫర్ బేగ్, కోటగిరి మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, వార్డు సభ్యుడు దయానంద్ పాల్గొన్నారు.
- **కరపత్రాల ఆవిష్కరణ -** కోటగిరి, జూన్ 26 : హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జూలై 7న నిర్వహించే దండోరా రజతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ నాయకుడు విద్యాసాగర్ తెలిపారు. కోటగిరిలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేగాం సాయిలు, బాన్సువాడ డివిజన్ ఇన్‌చార్జి నాగేశం, కోటగిరి, పొతంగల్ మండలాల ఇన్‌చార్జి బొర్ర సాయన్న, కోటగిరి మండల అధ్యక్షుడు గోపు సాయిలు, ఉపాధ్యక్షుడు కన్నం శ్రీనివాస్, పొతంగల్ మండల అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
- **ఘనంగా స్వచ్ఛపక్వాడ -** ఖలీల్‌వాడి, జూన్ 26 : జిల్లా కేంద్రంలోని కూమార్‌గల్లీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమాన్ని సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ భరత్‌రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించి, మొక్కలను నాటారు.
- **భోజన టెండర్‌కు దరఖాస్తుల ఆహ్వానం -** ఖలీల్‌వాడి, జూన్26: జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో భోజనం ఏర్పాటు చేసే టెండర్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీబీఎస్ బాలికల వసతిగృహంలో ఉండి, చదువుకుంటున్న విద్యార్థులకు భోజన సరఫరా చేస్తూ, మెస్ ఫీజులు వసూలు చేసేందుకు ఆసక్తి ఉన్న వారు ఈనెల 28న మధ్యాహ్నం 3 గంటలకు వైద్య కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.
- **తైబజార్ వేలం వాయిదా-** ఎడపల్లి, జూన్ 26: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో వారసంత తైబజార్ వేలం డీఎల్పీవో సాయిబాబా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వేలంలో పాల్గొన్న ఇద్దరు రూ.రెండు లక్షల 50 వేల వరకు పాడి ఆగిపోయారు. గతంలో కంటే తక్కువ ధర పలకడంతో వేలాన్ని ఈనెల28కు వాయిదా వేసినట్లు కార్యదర్శి నాగరాజు గౌడ్ తెలిపారు.
- **మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించాలి -** ఏర్గట్ల, జూన్ 26: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఎనిమిది గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్ బుధవారం సమావేశం నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ.. మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించేందుకు సర్వే నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు వివరించాలన్నారు. ఏపీవో వెంకటేశ్, టీఏ గంగాధర్ పాల్గొన్నారు.
- **ఘనంగా ఆలయ వార్షికోత్సవం-** నవీపేట,జూన్ 26: పొతంగల్‌లో బుధవారం శివ పంచాయతన ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ ఘనంగా నిర్వహించారు. వివిధ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు, మాజీ సర్పంచ్ రవీందర్‌రావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.
- **కమ